AP 4PG 19 - 3- 2026 THURSDAYqxp_Layout 1 19-03-2026 06:44 AM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
గురువారం 19 మార్చి 2026

# అసాంఘిక కార్యకలాపాలు అణిచివేయాలి... మహిళ భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలి ....

- రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి...
- రౌడీ షీటర్లు పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి..
- జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ . .



పుట్టపర్తి , మార్చి 18 (అనంత ప్రభ)

పుట్టపర్తి సబ్‌డివిజన్ పరిధిలోని నల్లమాడ సర్కిల్‌లో పోలీస్ స్టేషన్,ఆమడగూరు స్టేషన్లను ఈరోజు (గురువారం) జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు వార్షిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, లాకప్ గది, రిసెప్షన్, కంప్యూటర్ గదులు మరియు పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణపై రికార్డుల నిర్వహణ, లాంగ్ పెండింగ్ కేసులు, ఎన్డిపిఎస్ కేసులపై లోతుగా సమీక్ష నిర్వహించారు.

, మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్టేషన్లలో పట్టుబడిన వాహనాల కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో భాగంగా పోలీసులు నిర్వహించే అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. అలాగే సర్కిల్ పరిధిలోని గ్రామాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ గారు సూచించారు.

ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ మద్యం, ఇసుక రవాణా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడి పందాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదేశించారు.

బాల్య వివాహాలు, గంజాయి వినియోగం, సైబర్ మోసాలు, పోక్సో కేసులు మరియు నూతన చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

డ్రోన్ ద్వారా ప్రత్యేకంగా పెట్టాలి,

నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, రాత్రి వేళల్లో గస్తీలు బలోపేతం చేయాలని, చోరీలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అవినీతికి తావులేకుండా నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్పీ గారు సూచించారు

ఈ వార్షిక తనిఖీలో డిఎస్పీ విజయ్ కుమార్, సీసీ చిరంజీవి, సిఐ శ్రీనివాసులు, ఎస్సైలు ప్రదీప్,గోపాలకృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం
## డోర్ టు డోర్ కార్యక్రమంతో మాంత్రికి గ్రామాల్లో సందడి



ఆదోని, మార్చి 18 (అనంత ప్రభ)

ఆదోని మండల పరిధిలోని మాంత్రికి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "రైతన్న... మీకోసం" వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించగా, టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయకుడు కుమారుడు కొంక సిద్ధార్థ నాయుడు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టిడిపి నాయకుడు రంగస్వామి నాయుడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా మాంత్రికి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రైతులను ప్రత్యక్షంగా కలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడైన రైతుకు పథకాల లబ్ధి చేరేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా "అన్నదాత సుఖీభవ" పథకం కింద ఈ సంవత్సరానికి వ్యవసాయ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న రూ. 20,000 ఆర్థిక సహాయం గురించి గ్రామస్థులకు వివరంగా తెలియజేశారు. ఈ పథకం రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున రైతులు, గ్రామస్థులు పాల్గొని తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, మండల అధ్యక్షుడు శివప్ప, రంగన్న, లక్ష్మీనారాయణ, జిందా శంకర్, ఎక్స్ కౌన్సిల్ అంజి, సదుల్లా, గిడ్డయ్య, శంకర్, మాంత్రికి రాము, పెద్ద గిడ్డయ్య, రామంజి, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, రాష్ట్ర మరియు పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ముగిసింది కౌన్సిలర్ పదవి మాత్రమే... ప్రజా సేవ కొనసాగుతుంది: ఫయాజ్ అహ్మద్ నిజామి

ఆదోని , మార్చి 18 (అనంత ప్రభ)

ఆదోని పట్టణం 40వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. ఫయాజ్ అహ్మద్ నిజామి తన పదవీకాలం ముగిసిన సందర్భంగా భావోద్వేగంగా స్పందించారు. ఐదేళ్ల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు, మధుర జ్ఞాపకాలు, కొన్ని చేదు అనుభవాలు, సంతోషాలు, బాధలు ఎదుర్కొన్నానని తెలిపారు.తనకు ఊపిరి ఉన్నంత వరకు ఆదోని పట్టణం, ముఖ్యంగా 40వ వార్డు పరిధిలోని నిజాముద్దీన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, హెచ్.పీ గ్యాస్ లైన్, ఎన్‌టీఆర్ నగర్, ఖాజీ గడ్డ, మైనార్టీ కాలనీ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ఉండనున్నట్లు స్పష్టం చేశారు.

కౌన్సిల్ సమావేశాల్లో తన వార్డు అభివృద్ధి కోసం కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, మరుగుదొడ్లు, సచివాలయాలు, పైప్‌లైన్స్ వంటి పలు అభివృద్ధి పనులు తన హయాంలో పూర్తి అయ్యాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, యూత్ ఐకాన్ జయ మనోజ్ రెడ్డి, తనకు అండగా నిలిచిన అన్న అబ్దుల్ రషీద్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కమిషనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మున్సిపల్ విభాగాల అధికారులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. 40వ వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

అభివృద్ధి పనులు ఇలా...



నిజాముద్దీన్ కాలనీలో మెయిన్ బీటీ రోడ్ నిర్మాణం పూర్తి

వెంకటేశ్వర కాలనీలో బీటీ రోడ్, డ్రైనేజీ ఏర్పాటు

హెచ్.పీ గ్యాస్ లైన్ నుంచి కబ్రిస్తాన్, ఇద్గా వరకు బీటీ రోడ్

ఖాజీ గడ్డలో ఎలక్ట్రిక్ పోల్స్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు

వెంకటేశ్వర కాలనీ, ఎన్‌టీఆర్ నగర్, దబర్ గుంటలో త్రీ–ఫేజ్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మైనార్టీ కాలనీలో బీటీ రోడ్, డ్రైనేజీ నిర్మాణం మైనార్టీ కాలనీలో గవర్నమెంట్ స్కూల్ ఏర్పాటు

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

తాగునీటి కోసం 6 అంగుళాల పైప్‌లైన్ ఏర్పాటు

సాంక్షన్ అయిన పనులు నిజాముద్దీన్ కాలనీలో మురుగుదొడ్ల నిర్మాణానికి రూ. 25 లక్షలు డ్రైనేజీ అభివృద్ధికి రూ. 16 లక్షలు

ఆర్. ఫయాజ్ అహ్మద్ నిజామి
మున్సిపల్ కౌన్సిలర్
వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిజాముద్దీన్ కాలనీ, ఆదోని

## మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో
## ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ సమన్వయంలో ఘనంగా కార్యక్రమం

ఆదోని, మార్చి 18 (అనంత ప్రభ)

ఆదోనిలో పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం -- నిత్య అవసర సరుకులు 15 పంపిణీ

ఆదోని ప్రాంతంలో పార్టీ బలోపేతం లక్ష్యంగా నిర్వహించిన ముఖ్య కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ సమన్వయంలో విజయవంతంగా సాగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

అలాగే కార్యక్రమంలో భాగంగా అవసరమైన కుటుంబాలకు నిత్య అవసర సరుకులు 15 కిట్‌లను పంపిణీ చేశారు. ఈ చర్య ద్వారా ప్రజలకు సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.



పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని, నాయకత్వం ఇచ్చే మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి క్రమశిక్షణ, ఐక్యత ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడమే తమ ముఖ్య లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని నాయకులు వెల్లడించారు.

## అనంతపురం రూరల్ ఉప్పర్ల పల్లి (దామోదర్ సంజీవయ్య కాలనీ )సమస్య పరిష్కరించాలి.

అనంతపురం, మార్చి 18 (అనంత ప్రభ)

అనంతపురం. అనంతపురం రూరల్ కాలనీ సమస్య లపైన ఈరోజు ఏ. పి. యం. ఆర్. పి. ఎస్. అధ్యక్షులు దాస్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూఅనంతపురం జిల్లా కలెక్టర్ గారికి అనంతపురం రూరల్ ,ఉప్పరపల్లి సర్వే నంబర్ 194–8 నందు " గౌ "దామోదరం సంజీవయ్య కాలనీకి "కరెంటు నీళ్లు కట్ చేయించిన ఎం డి ఐ మరియు ఏ .ఈ గారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ వినతి:

కీ. శే.గౌ" దామోదరం సంజీవయ్య కాలనీలో బడుగు , బలహీనవర్గాలు యానాభైఐదు మంది నివాసం ఉంటున్నారు. వీరికి హైకోర్టు ఉత్తరువు ద్వారా స్టేటస్ కో ఉత్తరువు ఉంది. అదేవిధంగా అన్ని అర్హతలు ఉన్నా వీరు ఏమి తప్పు చేశారని నీళ్లు కరెంట్ కట్ చేశారు. అర్థం కాని సమస్య వారి కనీస హక్కు నీళ్లు . అదికాల రాయడం చనీయం.

నీళ్లు లేక కరెంట్ లేక చీకటిలో పాములు కొరికి చనిపోతే యం. డి. ఓ మరియు , ఏ .ఈ గారికీ బాధ్యులని గౌ"కలెక్టర్ గారికి చెప్పడం జరిగినది. ఇది చాలా సీరియస్ గా తీసుకోవాలని ఇలాంటివి పునరావృతం కారాదని మనవి .




వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బీసీ ఆర్దాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ సూరి సీఎం నరసింహులు దొడ్డప్ప నాగరాజు వేస్తా నారాయణస్వామి వడ్డే రవి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు, ఉద్యమ నమస్సులతో బి సి ఆర్ దాస్, అనంతపురం ,9440983815

## దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం
## జనసేన ఇన్చార్జ్ వాల్మీకి లక్ష్మన్న పాల్గొనడంతో మంత్రాలయంలో ఘన కార్యక్రమం

మంత్రాలయం, మార్చి 18 (అనంత ప్రభ)

మంత్రాలయం టౌన్ ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగుల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందనను రేకెత్తించింది.

ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇన్చార్జ్ వాల్మీకి లక్ష్మన్న, బీజేపీ ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. దివ్యాంగుల కోసం ఉచిత బస్సు సౌకర్యం అందించడం ద్వారా వారి దైనందిన జీవనంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ నాయుడు, టిప్పు సుల్తాన్, వెంకటపతి రాజు, చావడి వెంకటేష్, బసలదొడ్డి ఈరన్న, పల్లిపాడు రామిరెడ్డి, ఎన్ రాకేష్ రెడ్డి, నాడిగిన అయ్యన్న, వరదరాజులు, వెంకటేష్, పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ నాయకులు లక్ష్మారి ఏసోబు, ఇతర నాయకులు, బీజేపీ కార్యకర్తలు మరియు ఆర్టీసీ అధికారులు కూడా హాజరయ్యారు



AP 4PG 19 -3- 2026 THURSDAYqxp_Layout 1 19-03-2026 06:44 AM Page 2



## నవోదయలో సీటు సాధించిన విజన్ విద్యార్థిని ఇషానా రెడ్డి



యాడికి, మార్చి 18 (అనంత ప్రభ)

జవహర్ నవోదయ విద్యాలయ సమితి నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ కి చెందిన గంగశేఖర్ రెడ్డి కుమార్తె ఇషానారెడ్డి ప్రతిభ కనబరిచి నవోదయలో సీటు సాధించింది. ఆమె 93.75 మార్కులు సాధించి ఉత్తమ ఫలితం సాధించడం విశేషం. ఈ సందర్భంగా విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ విద్యార్థిని ఇషానారెడ్డిని అభినందిస్తూ, కుమార్తెను ప్రోత్సహించిన తండ్రి గంగశేఖర్ రెడ్డిని సన్మానించారు. నవోదయ ప్రవేశ పరీక్షలో విజన్ విద్యాసంస్థలకు చెందిన దాదాపు పది మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, సీట్లు పరిమితంగా ఉండటంతో అందరికీ ప్రవేశాలు లభించలేదని పాఠశాల యాజమాన్యం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్, శేఖర్, కోటి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మార్చి 18 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో మండల కేంద్రానికి చెందిన ఈటే అచ్చన్న 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చన్న భార్య జ్ఞానక్షమ్మ, పెద్ద కుమారుడు ఈటే జాను, కోడలు దేవమని, మనవళ్లు అభిషేక్, బిట్టు, మనవరాలు ఇంద్రజ కలిసి ఆశ్రమంలో భోజన ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ప్రతి సంవత్సరం తమ తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమ వాసులు ఈటే జాను కుటుంబాన్ని అభినందిస్తూ వారి సేవా భావాన్ని కొనియాడారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాదాల అనిల్



యాడికి, మార్చి18 (అనంత ప్రభ)

తెలుగు వారి సాంప్రదాయ పండుగ ఉగాది సందర్భంగా యాడికి మండల ప్రజలందరికీ టిడిపి మాజీ మండల కన్వీనర్ మాదాల అనిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపుతూ, కొత్త ఆశయాలకు నాంది పలికే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. ఉగాది పచ్చడిలోని తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు రుచులు మన జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలనే సందేశాన్ని ఉగాది ఇస్తుందన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరం యాడికి మండల ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఐక్యంగా అభివృద్ధి దిశగా పయనిస్తూ, ఆనందమైన జీవితం గడపాలని కోరుతూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు

## ఫిర్యాదుపై విచారణ

యాడికి, మార్చి18 ( అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని చిక్కేపల్లి అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న కార్యకర్త లోకేశ్వరి అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న నాలుగు సంవత్సరాల చిన్నారికి వాతలు పెట్టిందని చిన్నారి తల్లి వనజ కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై ఐ సి డి ఎస్ సిడిపిఓ సాజిదబేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి బుధవారం క్షేత్రస్థాయిలో విచారించారు.

## ఆత్మకూరు లో సజావుగా జరిగిన 10వ తరగతి హిందీ పరీక్ష



ఆత్మకూరు, మార్చి 18 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలు రెండు ఉండగా బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రెండవ రోజు 10 వ తరగతి హిందీ పబ్లిక్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు మొత్తం 39 మంది విద్యార్థినీలు ఉండగా అందులో 36 మంది విద్యార్థినిలు హిందీ పబ్లిక్ పరీక్ష రాయగా ముగ్గురు అమ్మాయిలు పరీక్షకు గైర్హాజరు అయినట్లు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ లీమరోస్ తెలియజేశారు.

## ఇండియన్ గ్యాస్ డోర్ డెలివరీపై స్పష్టత



యాడికి, మార్చి18 (అనంత ప్రభ)

యాడికిలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో డోర్ డెలివరీ సౌకర్యం ఉన్నప్పటికీ, ఈ నెల 18 వరకు గ్యాస్ బుక్ చేసుకున్న పలువురు వినియోగదారులు నేరుగా ఏజెన్సీకి చేరుకోవడంతో అక్కడ రద్దీ నెలకొంది. వినియోగదారులు సిలిండర్లను వరుసలో ఉంచి గ్యాస్ కోసం వేచి చూశారు. ఈ పరిస్థితిని గమనించిన సీఐ శ్రీనివాసులు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సీఎస్‌డీటీ మల్లేష్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఎస్ఐ వెంకటేష్ తదితర అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఏజెన్సీని పరిశీలించారు. పెద్ద సంఖ్యలో వినియోగదారులు ఏజెన్సీ వద్దకు వచ్చినట్లు గుర్తించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ వరకు బుక్ చేసిన గ్యాస్ సిలిండర్లను ముందుగా డెలివరీ చేయాలని నిర్ణయించారు. అధికారులు సమన్వయంతో మార్చి 15 వరకు ఉన్న పెండింగ్ గ్యాస్ డెలివరీలను పూర్తిచేశారు. ఇకపై మార్చి 16 తరువాత గ్యాస్ బుక్ చేసిన వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీకి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ప్రతి వినియోగదారునికి ఇంటి వద్దకే సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## కౌలు రైతుల సమస్యపై డిఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన కౌలు రైతు సంఘం




అనంత, మార్చి 18 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందర కౌలు రైతు అధ్యక్షులు బుధవారం రోజున ధర్నా కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో కాలు రైతుల రక్షణ మరియు సంక్షేమ కోసం నూతన చట్టాన్ని తీసుకురావాలని రుణ సదుపాయం మరియు ఇతర ప్రభుత్వం ఫలాలని అందించాలని కౌలు రైతుల సమస్యలపై 20 డిమాండ్లతో కూడిన వినత పత్రాన్ని డిఆర్ఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో

కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ కాటమయ్య,

కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు

కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ,

కౌలురైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, గోపాల్, ఈశ్వరయ్య,రామాంజనేయులు, పి నారాయణపురం హనుమంత్ రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఎల్ రామాంజనేయులు, గోపాల్ నాయక్, ఆంజనేయులు, గోవిందు, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు 'ఉగాది' శుభాకాంక్షలు



అనంతపురం, మార్చి 18 (అనంత ప్రభ)

శ్రీపరాభవనామ ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. తీపి, చేదు కలయికే జీవితమని.. షడ్రుచుల సమ్మేళనం ఉగాది పర్వదినమని తెలిపారు. శ్రీపరాభవనామ సంవత్సరంలో జిల్లా సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అన్నీ శుభాలే కలగాలని ఆకాంక్షించారు. పల్లెలు, పట్టణాలు కళకళలాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు నిత్యం వర్ధిల్లాలని అనంత పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని... ఇంటింటా ఆనందాలు, సిరిసంపదలు నిండాలని అభిలషించారు. ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

## ఎర్రనేలా కొట్టాల మాజీ కార్పొరేటర్ ఘనంగా వీడ్కోలు



అనంతపురం, మార్చి 18 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం ఒకటవ డివిజన్ కార్పొరేటర్ గా పది సంవత్సరాలనుండి ఏక దాటిగా డివిజన్ అభివృద్ధి కోసం ఎన్నో సేవచేసిన లాలు ను ఎర్రనేలా కొట్టాల ప్రజలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకోగటం విజయభాస్కర్ రెడ్డి ఎర్రనేలా కొట్టాలమాజీ మునిసిపాల్ కార్పొరేటర్ చంద్ర మౌళి, బిల్డర్ రాము, రాజేంద్ర యాదవ్, ఖాదర్ బాషా రాజ్ జనార్దనరెడ్డి మరియు లాలు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం పార్టీలకు అతీతంగా ఘనంగా కుమార్ యాకోబు ఈ కార్యక్రమం లో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం



కర్నూలు, మార్చి 18 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని జిల్లా కలెక్టర్ సిరి అధికారికంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు సౌకర్యవంతమైన ప్రయాణం కలగడమే కాకుండా, వారి దైనందిన జీవితంలో మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

అలాగే, దివ్యాంగులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం తరఫున మరింత సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎం, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందలీ చైర్మన్ విక్రమ్ సింగ్, దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, డైరెక్టర్లు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ఘనంగా తోఫా పంపిణీ మత సామరస్యానికి పిలుపు



ఆదోని, మార్చి 18 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డి వై ఎఫ్ ఐ , కె వి పి ఎస్ అవాజ్, మహిళా సంఘం ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ాఖీ× జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, డి వై ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి వెంకటేష్, మహిళా సంఘం కార్యదర్శి మక్బూల్ బాను, అవాజ్ నాయకులు ఇక్బాల్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొని ముస్లిం మైనార్టీ ప్రజలకు తోఫాలు అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ మనలో ఐక్యత, సహనం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు.

అలాగే సమాజంలో మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు ఎల్లప్పుడూ ఐకమత్యంతో కలిసి మెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించిన ఏవో




కూడేరు, మార్చి 18 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని గ్రామాలలో "రైతన్న మీకోసం" కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. నేల తేమను బట్టి లోతు దుక్కులు దున్ని చీడపీడలను తగ్గించాలి. ఎల్నినో ప్రభావం కారణంగా ఖరీఫ్ 2026లో ఆరుతడి పంటలను సాగు చేయాలి. మార్కెట్ ధరలు, సాగు పద్ధతుల కోసం 2.0 వంటి యాప్స్ ఉపయోగించాలి. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకుని ప్రత్యేక గుర్తింపు సంఖ్య పొందాలి. వ్యవసాయ అధికారి కడదరకుంట, చోళ సముద్రం గ్రామాల్లో రైతులతో చర్చించారు. సిబ్బంది నరేష్, అర్చన పాల్గొన్నారు

## భారత్ గ్యాస్ గోడన్ తనిఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటీ తహాశీల్దారు



కూడేరు, మార్చి 18 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ గోడౌన్ ను బుధవారం రోజున సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శాంతకుమారి ఏఎస్ఐ రామానాయుడు తనిఖీ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న గ్యాస్ సిలిండర్, బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు డెలివరీ (పంపిణీ) ఆలస్యం అవుతుందన్న లబ్ధిదారుల ఫిర్యాదు మేరకు సి ఎస్ డి టి తనిఖీ చేపట్టారు. మండల కేంద్రంలోని గ్యాస్ గోడౌన్ నందు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వా నిబంధనల మేరకు లబ్ధిదారులకు గ్యాస్ అందించాలని సి ఎస్ డి టి శాంతకుమారి గ్యాస్ గోడెన్ యాజమాన్లను ఆదేశించారు

## జడ్.పి.హెచ్.ఎస్ నందు ప్రశాంతంగా జరిగిన రెండవ రోజు 10 వ తరగతి పరీక్షా



కూడేరు, మార్చి 18 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలు 2 ఉండగా బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీలో రెండవ రోజు 10 వ తరగతి తెలుగు పబ్లిక్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులు మొత్తం 312 మంది విద్యార్థుల ఉండగా అందులో 306 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో రాయిగా 6 విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు 203 మంది విద్యార్థులు ఉండగా 199 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. కేజీబీవీ లో 109 మంది విద్యార్థినిలు ఉండగా 107 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా ఇద్దరూ విద్యార్థినిలు పబ్లిక్ పరీక్షలు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ మహమ్మద్ గౌస్ తెలియజేశారు

## తలుపూరు లో రైతన్న మీకోసం కార్యక్రమం




ఆత్మకూరు, మార్చి 18 (అనంత ప్రభ )

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల తలపూరు గ్రామంలో రాష్ట్ర పార్టీ మరియు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు బుధవారం రోజున రైతన్నా.... మీకోసం వారోత్సవాలు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారులతో కలసి తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతుల ఇళ్ల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు స్వర్ణ, ఏ ఈ ఓ అక్కమ్మ, గ్రామ సిబ్బంది. మండల కన్వీనర్ శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, విశ్వనాథరెడ్డి, నారాయణస్వామి, భాస్కర్ పాలెం బుజ్జన్న, తలారి అక్కలప్ప, నాగిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మంజునాథ, తిరుపతిరెడ్డి, రాజశేఖర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జడ్.పి.హెచ్.ఎస్ నందు ప్రశాంతంగా 2 వ రోజు 10 వ తరగతి హిందీ పరీక్షా



కూడేరు, మార్చి 18 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలు 2 ఉండగా బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీలో రెండవ రోజు 10 వ తరగతి తెలుగు పబ్లిక్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులు మొత్తం 312 మంది విద్యార్థుల ఉండగా అందులో 306 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో రాయిగా 6 విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు 203 మంది విద్యార్థులు ఉండగా 199 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. కేజీబీవీ లో 109 మంది విద్యార్థినిలు ఉండగా 107 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా ఇద్దరూ విద్యార్థినిలు పబ్లిక్ పరీక్షలు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ మహమ్మద్ గౌస్ తెలియజేశారు.

AP 4PG 19 - 3- 2026 THURSDAYqxp_Layout 1 19-03-2026 06:44 AM Page 3









# డయాబెటిస్ రోగుల కోసమే ఈ తియ్యని పాయసం రెసిపి



డయాబెటిస్ రోగులు టేస్టీ పాయసాలకు దూరంగా ఉండాల్సిందేనా? జీవితాంతం నోరు కట్టేసుకోవాల్సిందేనా? అవసరం లేదు. ఇలా తీయడి పాయసాలు తయారుచేసుకుని తినవచ్చు. వీటిని తినడం వల్ల స్వీట్ తిన్న ఫీలింగ్ కలుగుతుంది. స్వీట్ క్రేవింగ్స్ కూడా తీరుతాయి. వీటిని తయారుచేయడం చాలా సులువు. పైగా ఇందులో చక్కెర, బెల్లం వంటివి వినియోగించము. కాబట్టి ఆరోగ్యం కూడా.

కావాల్సిన పదార్థాలు

పాలు – రెండు కప్పులు

కుంకుమ పువ్వు – అయిదు రేకులు

ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలు – మూడు టీస్పూన్లు

బియ్యం – పావు కప్పు

పిస్తాలు – నాలుగు

యాలకుల పొడి – అర స్పూను

తయారీ ఇలా

1. పాలు ముందుగా మరిగించి పక్కన పెట్టుకోవాలి.
2. బియ్యాన్ని ముందుగానే మూడు గంటల పాలూ నానబెట్టాలి. వాటిని నీళ్లు వడకట్టి మెత్తగా రుబ్బుకోవాలి.
3. చిన్న గిన్నెలో పాలు వేసి, కుంకుమ పూలను నానబెట్టాలి.
4. పిస్తా పప్పును తరగి పక్కన పెట్టుకోవాలి.
5. మరిగించిన పాలను గిన్నెలో వేసి స్టవ్ మీద పెట్టుకోవాలి.
6. చిన్న మంటపై ఉడికించాలి. అందులో బియ్యం పేస్టును వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి.
7. అందులో పచ్చి యాలకుల పొడి కూడా వేసి కలపాలి.
8. ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలను మెత్తటి పేస్టులా చేసి వాటిని వేసి కలపాలి. చిక్కని పాయసంలా అయ్యాక స్టవ్ కట్టేయాలి.
9. పిస్తా పప్పును సన్నగా తరిగి పైన చల్లుకోవాలి. టేస్టీ పాయసం రెడీ అయినట్టే.

# వేసవిలో ఇన్ఫ్లమేషన్ తగ్గించే మూలికలు ఇవే..!

వేసవి కాలం ఇన్ఫ్లమేషన్ సీజన్. ఈ సీజన్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి.. ఇవి శరీర రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. ఇది ఇన్ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది. మన శరీరంలో వాపు, మంట కారణంగా కడుపులో సమస్యలు, అలర్జీలు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. మన శరీరంలోని ఇన్ఫ్లమేటరీ లక్షణాలను తగ్గించడానికి.. అనేక శక్తివంతమైన మూలికలు, సుగంధ ద్రవ్యాలు సహాయపడతాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్‌తో పోరాడటంతో పాటు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఈ వేసవిలో మీ ఆరోగ్యానికి మేలు చేసే మూలికలు, సుగంధ ద్రవ్యాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పసుపు..

పసుపులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో పసుపును వినియోగిస్తారు. కర్కుమిన్ ఒక శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పసుపు కీళ్లనొప్పులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి సమస్యల్లో వాపును తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది. మీరూ తీసుకునే ఆహారం, పానీయాలలో పసుపు తీసుకుంటే మీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

అల్లం..

అల్లం అద్భుతమైన హెర్బ్. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పి, వాపు, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అల్లంలోని ఔషధ గుణాలు.. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, పొట్టకు ఉపశమనం కలిగిస్తుంది. వేసవికాలంలో మీ ఆహారంలో మసాలాగా అల్లాన్ని తీసుకుంటే మంచిది. అల్లం టీ తాగినా మంచిదే.

దాల్చిన చెక్క..

దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. దీనిని ఓట్ మీల్, స్మూతీస్, వంటల్లో మసాలాగా దాల్చిన చెక్కను తీసుకోండి.

ఈ మూలికలతో.. శరీరంలో మంట, వాపు తగ్గుతాయి..!

వెల్లుల్లి..

వెల్లుల్లిలో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి మీ డైట్‌లో చేర్చుకుంటే శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇన్ఫ్లమేషన్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని వంటల్లో వేసుకుని తీసుకోవచ్చు, పచ్చిగా తిన్నా మంచిదే.

రోజ్మేరీ..

రోజ్మేరీని మెడిటరేనియన్ వంటకాలలో ఎక్కువగా వాడుతూ ఉంటారు. రోజ్మేరీలో రోస్మరినిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనం. ఇది శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరచి, జీర్ణక్రియను ప్రోత్సహిస్తోంది.

తులసి

తులసిలో ఇటాలియన్ వంటకాల్లో ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇందులో యూజీనాల్ అనే సమ్మేళనం ఉంటుంది, దీనికి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. తులసి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. . దీనిని సలాడ్‌లలో మసాలాగా, పాస్తాలో వేసుకుని తినొచ్చు. ఉదయం పూట నాలుగు ఆకులు తిన్నా మంచిదే.



# నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరంలో వేడి ఎక్కువ అవ్వడం, అధిక ఒత్తిడికి గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..

నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. తేనెలో చిటికెడు పసుపు కలిపి అప్లై చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..

శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..

నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది. నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.

# ఈ కాండం రసం తాగితే.. యూరిక్ యాసిడ్ సమస్య తగ్గుతుంది..!

ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోంది. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ.. తీవ్రమైన నొప్పి వస్తుంది. దీన్నే గౌట్ సమస్య అంటారు. మనం తీసుకునే ఆహారంలోని ప్యూరిన్స్ విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగినా, విసర్జన సరిగా జరగకపోయినా అది రక్తంలో నిలిచిపోయి గౌట్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలం యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా ఉంటే.. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవాలపై దుష్ప్రభావం చూపుతుంది.

యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని స్థాయిలు తగ్గించడానికి మెడిసిన్స్ కూడా ఉన్నాయి. అయితే, మీరు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి.. ఆయుర్వేద నివారణలు కూడా ప్రయత్నించవచ్చు.

తిప్పతీగ..

ఆయుర్వేదంలో వాడే అద్భుతమైన ఔషధ మొక్క తిప్పతీగ. సంస్కృతంలో దీన్ని అమృతవల్లి అంటారు. అంటే మరణం లేకుండా చేసేదని అర్థం. దీని ఆకులు, కాండం, పువ్వు, వేరు, విత్తనం... ఇలా మొక్క మొత్తం ఔషధగుణాలు నిండి ఉంటాయి. ఇందులో మినరల్స్, లవణాలు ఎక్కువగా ఉంటాయి. దీని ఔషధ గుణాలు చాలావరకు కాండం, ఆకుల్లో ఉంటాయి. ఈ సమర్థమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. తిప్పతీగ యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యకు చెక్ పెట్టడానికి అద్భుతమైన మూలిక, ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేతుంది.

తిప్పతీగ కాండం నుంచి సేకరించిన రసం.. గౌట్ సమస్యకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని 2017లో జరిపిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేస్తుంది.

ఈ లాభాలు ఉంటాయి..

తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ అలెర్జిక్, యాంటీ హెచ్ఐవి, యాంటీకాన్సర్ గుణాలు మెండుగా ఉంటాయి. కామెర్లు, మూత్ర సమస్యలు, చర్మ వ్యాధులు, మధుమేహం, రక్తహీనత, ఇన్ఫ్లమేషన్, అలర్జీలు.. ఇలా అనేక సమస్యల నివారణలో ఈ తీగని వాడతారు. తిప్పతీగ ఆకులతో చేసిన అరటీస్పూను పొడిని ఉదయం, రాత్రి భోజనం తరవాత నీళ్లలో కలిపి తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని ఆకులలో ప్రొటీన్, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్స్ , గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డెంగీ, అలర్జీతో వచ్చే జ్వరాలన్నింటికీ తిప్పతీగ మంచి మెడిసిన్‌లా పని చేస్తుంది. కాడలతో సహా దీని ఆకుల్ని మెత్తగా నూరి, నీళ్లలో కలిపి జ్యూస్ / టీ రూపంలో ఖాళీ కడుపుతో తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి.


ఎలా తీసుకోవాలి..?

తిప్పతీగ తాజా ఆకులు, కాండం తీసుకోని వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే గ్రైండ్ చేసి 1 గ్లాసు నీళ్లలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. ఆ తర్వాత దీన్ని ఫిల్టర్ చేసి తాగొచ్చు.
తాజా తిప్ప తీగను ఆకులతో పాటు దంచి, రసం తీసి తాగొచ్చు. ఎండించి పొడి రూపంలోనూ తీసుకోవచ్చు. చెంచాడు చూర్ణాన్ని వేడినీటిలో కలిపి గానీ కషాయంగా కాచుకొని గానీ తాగొచ్చు. కాండం, ఆకుల రసమైతే పావు కప్పు నుంచి అర కప్పు వరకు తీసుకోవచ్చు.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com